ప్రజాశక్తి
గురువారం 5 జూన్ 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా







ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు

బీచ్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం

- నేటి నుండి ప్రారంభం
- తొలి రోజు జాతీయ స్థాయి క్రీడా పోటీలు
- రెండో రోజు నుండి స్టేజ్ ఈవెంట్లు
- ప్రత్యేక ఆకర్షణగా గేట్ వే ఆఫ్ అమరావతి ఐకాన్

'ఇది మన ఊరు.. మన పండుగ' నినాదంతో ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్ట్ – 2025కు సర్వం సిద్ధం చేశారు. పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్‌కు సంబంధించి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉండనుంది. ఎమ్యూజ్‌మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహించనున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60 అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరించనున్నారు. 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో వాటర్ స్పోర్ట్స్‌ను ప్రారంభించనున్నారు.

(పూర్తి వివరాలు 5వ పేజీలో)

రాజధాని నిర్మాణంలో స్థానికులకు ఉపాధి కరువు

- ఇతర రాష్ట్రాల కార్మికులకే పెద్దపీట
- కంపెనీలను నియంత్రించలేని సిఆర్‌డిఎ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో స్థానిక కార్మికులకు ప్రాధాన్యత దక్కడం లేదు. నిర్మాణ కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఆయా కంపెనీలు ఒడిసా, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, బీహార్ నుంచి కార్మికులను రాజధానికి తీసుకువచ్చాయి. రాజధానిలో భారీ ఎత్తున నిర్మాణాలను చేపడుతున్న సిఆర్‌డిఎ... స్థానిక కార్మికులకు పనులు కల్పించాలని కంపెనీలపై వత్తిడి కూడా తీసుకురాలేకపోయింది. రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల్లోని వ్యవసాయ భూములన్నీ భూ సమీకరణ ద్వారా తీసుకున్న సిఆర్‌డిఎ 2016లో భూమి లేని నిరుపేదలకు రూ.2500 పింఛను ఇచ్చి సరిపెట్టింది. దాదాపు 22 వేల కుటుంబాల వారు పింఛన్లు పొందారు. గత 10 ఏళ్లలో వేర్వేరు కారణాల వల్ల ఈ సంఖ్య 17 వేలకు తగ్గింది. గత ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం ఈ పింఛను మొత్తాన్ని రూ.2500 నుంచి రూ.5 వేలకు పెంచింది. ప్రస్తుతం 17 వేల మందికి రూ.5 వేల చొప్పున పింఛను ఇస్తున్నారు. భూమి లేని నిరుపేద కుటుంబాల వారు చేసేందుకు పనులు లేక ఉపాధి కోసం నిత్యం విజయవాడ, గుంటూరు, తెనాలి తదితర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. కొద్ది మంది హైదరాబాద్‌కు వెళ్లి వారానికి ఒకసారి వచ్చి వెళ్తున్నారు. రాజధాని గ్రామాల్లో 17 వేల మంది కార్మికులుంటే వారికి కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని కార్మికులను నిర్మాణ కంపెనీలు తీసుకురావడంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. మరోవైపు రాజధానిలో నెలకొన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా వలస వచ్చిన కార్మికులకు భద్రత, తగిన సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించారు. కొద్ది రోజుల క్రితం ఆయా శాఖల అధికారులతో విజయవాడలో సిఆర్‌డిఎ అధికారులు వలస కార్మికులకు భద్రత, సౌకర్యాలపై చర్చించారు. తాజాగా మంగళవారం తుళ్లూరు డిఎస్‌పి టి.మురళీకృష్ణ రాజధాని నిర్మాణంలో టెండర్లు పొందిన కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ప్రధానంగా వలస కార్మికులకు భద్రత అంశంపై చర్చించారు. భద్రతా చర్యలపై కంపెనీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. వలస వచ్చిన కార్మికుల జాబితాలను ఇవ్వాలని కోరారు. కార్మికులు పనిచేసే పని ప్రదేశాల వద్ద, వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, నేరస్తులను పనుల్లోకి తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు. అయితే కార్మికుల భద్రత, తగిన మౌలిక సదుపాయాలపై కార్మిక సంఘాలకు ఇప్పటి వరకు భాగస్వామ్యం కల్పించలేదు. అలాగే వలస కార్మికులకు వైద్య సదుపాయాలపై ఇంతవరకు తగిన నిర్ణయం తీసుకోలేదు. తుళ్లూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉండటం వల్ల ఏమైనా చికిత్సలు చేయించుకోవాలంటే విజయవాడ, గుంటూరు నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి
సిపిఎం రాజధాని ప్రాంత కార్యదర్శి ఎం.రవి

రాజధాని గ్రామాల్లో స్థానికంగా ఉంటున్న కార్మికులకు నిర్మాణ పనుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఎం రాజధాని ప్రాంత కార్యదర్శి ఎం.రవి కోరారు. దాదాపు 20 వేల మంది కార్మికులు పనుల్లేక ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని తెలిపారు. నిర్మాణ కంపెనీలు ఇతర ప్రాంతాల వారిని తీసుకువచ్చినా స్థానికులకు కూడా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారికి కూడా భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. తుళ్లూరు ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా విస్తరించి 24 గంటలూ చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కార్మికులకు తగిన సదుపాయాలపై కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు.

నేడు 'గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు తీర్పు - రాష్ట్రపతి రిఫరెన్స్ ఆర్టికల్ - సమాఖ్య వ్యవస్థపై దాడి'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : "గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు తీర్పు – రాష్ట్రపతి రిఫరెన్స్ ఆర్టికల్ 143 (1) సమాఖ్య వ్యవస్థపై దాడి" అంశంపై గురువారం సాయంత్రం 6 గంటలకు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన సదస్సు జరుగుతుంది. విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగే ఈ సదస్సులో ముఖ్య వక్తగా రాజ్యసభ సభ్యులు, డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది, ఐలు జాతీయ అధ్యక్షులు బికాస్ రంజన్ భట్టాచార్య, వక్తలుగా విట్ లా స్కూల్ డీన్ చెక్క బెనర్జి, మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, వి.డి.సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ పి.దివాకర్ బాబు, ఐలు ఎపి రాష్ట్ర అధ్యక్షులు కె.విజయ్ కుమార్ పాల్గొంటారు. ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.

రైల్వే సమస్యలను పరిష్కరించాలి

డిఆర్ఎంకు ఎంపి శివనాథ్, ఎంఎల్ఎలు బొండా, వసంత విజ్ఞప్తి

వార్త 2లో

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

- వైసిపి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పేర్ని, అవినాష్
- అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' ర్యాలీలు

సూపర్ సిక్స్ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని వైసిపి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్షులు పేర్ని నాని, దేవినేని అవినాష్ విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన క్రమంలో కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను అమలు చేయనందుకు నిరసనగా వైసిపి ఆధ్వర్యాన అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలను సమర్పించారు. గన్నవరం, విజయవాడ తూర్పు నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయా జిల్లా అధ్యక్షులు పేర్ని నాని, దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ముందుగా వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ప్రదర్శనలు, ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించారు.



గన్నవరంలో జరిగిన ఆందోళనలో పేర్ని నాని తదితరులు



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో జరిగిన ఆందోళనలో దేవినేని అవినాష్ తదితరులు

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశాలు
విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.
ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరం (ఎన్‌టిఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లు)
- విజయవాడ రూరల్
- పెనుగంచిప్రోలు
కృష్ణాజిల్లా
- పెనమలూరు - బాపులపాడు
- పెదపారుపూడి - గూడూరు
- కృత్తివెన్ను - మోపిదేవి
- పెడన
ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గాని, vjadesk@gmail.com మెయిల్‌కుగాని పంపగలరు
హాజరుకావాల్సిన చిరునామా:
ప్రజాశక్తి కార్యాలయం తాడేపల్లి
సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218



నివాళులర్పిస్తున్న బాబురావు

సిపిఎం అభిమాని సత్యవతి మృతి

నివాళులర్పించిన బాబురావు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం అభిమాని సందక సత్యవతి (85) మంగళవారం నగరంలోని సీతన్నపేటలో గల స్వగృహంలో మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు పులి కృష్ణమూర్తి, స్థానిక పెద్దలు మహంతి రమణ, పి.సాంబిరెడ్డి, ఎం.మురళీకష్ణ తదితరులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ సత్యవతి భర్త అప్పారావు సీతన్నపేట ప్రాంత శాఖా కార్యదర్శిగాను, తుదిశ్వాస వరకూ పార్టీ నాయకునిగానూ కొనసాగుతూ స్థానిక ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేసే వారిని గుర్తు చేశారు. ఏలూరు కాల్వ వద్ద ఉన్న పేదల ఇళ్లను తొలగించే సందర్భంలో కాల్వ గట్ల వాసులకు పునరావాసం కింద నివాసాలు ఏర్పాటు చేయాలని జరిగిన ఉద్యమంలో అప్పారావు పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. ప్రకతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో పేదలందరికీ అండగా నిలిచారని గుర్తు చేశారు. సీతన్నపేట ప్రాంతంలో కళారూపాలు, కోలాట బందాలను తయారు చేయడంలో విశేష ఆసక్తి చూపేవారన్నారు. భర్త అప్పారావు ఉద్యమ ప్రస్థానానికి భార్య సత్యవతి అండదండలుగా ఉండేవారని, తమ కుమారులను కూడా యువజన సంఘంలో పనిచేసేలా తీర్చిదిద్దారని కొనియాడారు.

నేడు మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి బాధ్యతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సి.రాఘవాచారి మీడియా అకాడమీ రాష్ట్ర చైర్మన్‌గా ఆలపాటి సురేష్ కుమార్ గురువారం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరిస్తారని మీడియా అకాడమీ కార్యదర్శి వి.మణిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ మొగల్రాజపురం రెవెన్యూ కాలనీలో గల అకాడమీ కార్యాలయంలో సురేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.



అలరించిన బాలు సినీ సంగీత విభావరి

విజయవాడ : తెలుగుజాతి గర్వించదగిన మహా గాయకుడు పద్మవిభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతి వేడుకలు స్థానిక శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో స్వరాలయ సాంస్కతిక సేవాసమితి, జి.ఎస్.మెలోడీస్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. గాన గంధర్వుడు ఎస్పీ బాలు సినిమా పాటల మహాదశ సత్యవర్ధన్ ఏకగళ సినీ సంగీత విభావరిలో గాయనీ మణులు శిరీష, అంజుస్వామి, మల్లేశ్వరి పోటాపోటీగా స్వర సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని రక్తిగట్టించారు. ఈ సందర్భంగా సత్యవర్ధన్‌కు ఆత్మీయ సన్మానం జరిగింది. ముఖ్య అతిథులుగా చుక్కపల్లి తిరుమలరావు, పిన్నమనేని రాజా పాల్గొన్నారు. స్వరలయ కార్యదర్శి సుసర్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు పి.మోహన్ రామ్ ప్రసాద్, జి.ఎస్.మెలోడీస్ అధినేత జి.శ్రీనివాస్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు వేసవి శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పలు కారక్రమాలను నిర్వహించారు. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కే శేష బాల నీతి కథలు, పుస్తక పఠనం చేయించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ పర్యవేక్షించారు.

రైల్వే సమస్యలను పరిష్కరించాలి

డిఆర్‌ఎంకు ఎంపి శివనాథ్, ఎంఎల్‌ఎలు బొండా, వసంత విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : రైల్వే శాఖకు సంబంధించిన పలు సమస్యలపై విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్, మైలవరం ఎంఎల్‌ఎలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణ ప్రసాద్ బుధవారం విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్‌తో చర్చించారు. నగరంలోని డిఆర్‌ఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పలు రైల్వే సమస్యలను నియోజకవర్గాల వారీగా ప్రస్తావించారు. 2009లో ప్రారంభమై ఇప్పటికీ అసంపూర్తిగా మిగిలిపోయిన గుణదల ఆర్‌ఒబికి సంబంధించి డిపిఆర్ సిద్ధమైనా పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వాంబే కాలనీ- దేవినగర్ కట్ట వద్ద ప్రజలు రైల్వే ట్రాక్‌లు దాటుతూ ప్రమాదాలకు గురవుతన్నారని, ఆ ప్రమాదాలను నివారించేందుకు అండర్ పాస్ లేదా ఆర్‌యుబి ఆర్‌ఒబి నిర్మించాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా సింగ్‌నగర్ రెండో ఆర్‌ఒబి గురించి చర్చించారు. మీసాల రాజేశ్వరరావు వంతెన నుంచి రైల్వేస్టేషన్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. అలాగే ఎర్రకట్ట వంతెనను వీలైనంత వరకు వెడల్పు చేసి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని కోరారు. రాయనపాడు స్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అమత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద మోడల్‌గా తీర్చిదిద్దినందకు ఎంపీ అభినందనలు తెలిపారు. ఆతర్వాత కొండపల్లి రైల్వేస్టేషన్లో ప్రయాణీకులు పూర్తిస్థాయిలో ఫ్లాట్‌పామ్ లేకపోవటం వల్ల పడుతున్న ఇబ్బందులను వివరించారు. పూర్తిస్థాయిలో కొండపల్లి రైల్వేస్టేషన్ ఆధునీకరించాల్సిన పరిస్థితులను తెలియజేశారు. సమస్యలపై డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా ఆ పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, అడిషన్ డిఆర్‌ఎం పి.ఇ.ఎడ్విన్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ గతిశక్తి మనోహర్‌రెడ్డి, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ విష్ణువర్ధన్ రావు, సీనియర్ డిఇఎన్ వరుణ్ బాబు, సీనియర్ డిసిఎం వి.రాంబాబు, సీనియర్ డిఒఎం డి.నరేంద్ర వర్మ పాల్గొన్నారు.



డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపి శివనాథ్, ఎంఎల్‌ఎలు బొండా, వసంత

బ్యాంక్ చెక్కులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ, శాంతినగర్ కాపురస్తులు కిలారు శివరామకృష్ణ, తండ్రి మురళి మోహన్ (లేటు), మొబైల్ నెంబర్ 98661 87799 అను నాకు సంబంధించిన బ్యాంకు 3 చెక్కులు తాసిల్దార్ కార్యాలయం రహదారిలో 30-05-2025 శుక్రవారం పోయిన వి. చెక్కు వివరాలు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముస్తాబాద బ్రాంచిలో చెక్ నెంబర్ 1) 026701, 2)026702, 3) 026703 గల చెక్కు లు పోయినందున ఎవరికైనా దొరికిచ్చినచో పై అడ్రసుకు తెలపగలరు.

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
Crl. (DVC) Appeal 29/2022

BETWEEN:
Acholi Naga Bhushanam ... Appellant
And
Acholi Manasa, W/o Nagabhushanam, R/o D.No. 4-1-56/1, Op. Sarat Babu Hospital, Chittinagar, Vijayawada-9. ... Respondent

పై నెంబరు అప్పీలును అప్పిలెంటు, రెస్పాండెంటుపై దాఖలు చేసుకొని వున్నాను. సదరు అప్పీలులో రెస్పాండెంటుకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డరు చేయుచూ ది. 17-6-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు రెస్పాండెంటు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

విజయవాడ.
ది. 4-6-2025

ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు,
అడ్వకేట్ ఫర్ అప్పిలెంట్,
సూర్యారావుపేట, విజయవాడ-2.

IN THE COURT OF THE XVI ADDI-TIOANL DISTRICT AND SESSIONS JUDGE: NANDIGAMA
M.V.O.P.NO. 98 OF 2024

Between:
Marta Achhayamma @ Martha Achhayamma And others...PETITIONERS.
And
P Gowtham and others...RESPONDENTS
R-1 P.Gowtham., Son of Satyanarayana, Hindu, Aged about 24 years, Driver of the Car bearing No. AP 31 EF 3331, Resident of D. No. 1-1-3, Ravichettu Centre, Vidyadharpauram, Vijayawada, N.T.R. District.

పై నెంబరు M.V.O.P లో మీరు 1వ రెస్పాండెంట్ అయివుండి మీకు పలు మార్లు నోటీసులు పంపించి యున్నను నోటీసులు అమలు జరగనందున. శ్రీ కోర్టు వారు వరెస్పాండెంట్ అయిన మీకు నోటీసును పత్రికా ప్రచురణ ద్వారా అమలు చేయుటకుగాను ది. 16.06.2025 వ తేదినకు వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తెదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీకోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
షేక్ కరిముల్లా,
ఎన్.ఆషాలత,
షేక్ సమీర్ బడేమియా,
షేక్ జాన్ బాషా
న్యాయవాదులు, నందిగామ
సెల్ నెం.:9949119011

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి పూల లక్ష్మీ కుమారి, భర్త: పూల వెంకటేశ్వర రావు, హెచ్.నెం. 7-15, బి.సి. కాలనీ, జుజ్జూరు గ్రామం, వీరులపాడు మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా-521181. **2. శ్రీ పూల వెంకటేశ్వర రావు,** తండ్రి: నాగేశ్వర రావు, హెచ్.నెం. 7-15, బి.సి. కాలనీ, జుజ్జూరు గ్రామం, వీరులపాడు మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా-521181.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి పూల లక్ష్మీ కుమారి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.12-06-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.27-09-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 12-06-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఏపి-521181, ఎన్.టి.ఆర్ జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామం, మెయిన్ రోడ్డు, ఆర్.ఎస్.నెం.340/5, డి.నెం.7-15లో 194 చ.గ.ల విస్తీర్ణంలోని నివాస ఇల్లు మరియు అందు గల ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ భవనంకు **హద్దులు: తూర్పు:** చిన్నంశెట్టి అచ్చయ్య గారి ఆస్తి మరియు రామారావు గారి ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** బొమ్మిశెట్టి మోహనరావు గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు.

తేది: 30-05-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మహారాజశ్రీ మూడవ జూనియర్ సివిల్ జడ్జి, విజయవాడ
ఓ.ఎస్.నెం.1641/2022

Between
Union Bank of India
Rep by its Branch Manager
Gunadala, Vijayawada - Plaintiff.
and

డి-1: ఆర్.ఎస్. షాపింగ్ మాల్, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ ప్రొ. పి.రామ సునీత, భర్త: నాగేంద్ర, డి.నెం.9-42-64, వాగు సెంటర్, పోలీస్ స్టేషన్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-01.
డి-2: పి.రామ సునీత, భర్త: నాగేంద్ర, డి.నెం.3-13-1, గాంధీ కోపరేటివ్ బ్యాంక్ మేడపైన, రాజుల బజారు, రామవరప్పాడు, విజయవాడ-08. - ప్రతివాదులు.

పై దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు సబ్ సర్వీసు అనగా పత్రికా ముఖమున 1వ మరియు 2వ ప్రతివాదులకు నోటీసులు ఆర్డరు వేసి **ది.30-06-2025కి** వాయిదా వేసియున్నారు. ఇందుమూలముగా 1వ మరియు 2వ ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా **ది.30-06-2025** ఉదయం గం. **10.30** ని.లకు వారు స్వయముగా కాని లేక తమ లాయరు గారి ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల పై దావా 1వ మరియు 2వ ప్రతివాదులకు పరోక్షముగా తీర్మానించ బడునని తెలియచేయటమైనది.

/// కోర్టు వారి అనుమతితో ///
వాయిదా తేది: 30-06-2025

బి. టైటస్ జోసఫ్, యం. శివరామ్ బాబు
అడ్వకేట్స్
డి.నెం.17-11-1, కత్తి రామయ్య వీధి,
బాపిస్ట్ నగర్, విజయవాడ.

CHANGE OF NAME

I, RUPAM KUMARI (Old Name), W/o Chandan Sharma, Residing at Flat No.101, Chennapati Royal Residency, Patamatalanka, Benz Circle, Vijayawada-520010, AP, India. I have changed my name as **RUPAM SHARMA (New Name),** W/o Chandan Sharma, Hereafter my name is known as **RUPAM SHARMA (New Name),** W/o Chandan Sharma.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మరియు 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ
I.A.No.172/2025, I.A.No.173/2025, I.A.No.174/2025 in M.V.O.P.No.107/2016

Between :
కర్రి నాగమణి (Died), ...పిటీషనర్లు
మరియు
పులకందం రామకృష్ణ (Died), **వగైరాలు** ...రెస్పాండెంట్లు

R_2 : ఇండిగి రాజు, S/o. సింహాచలం, ప్రైవేట్ బస్ నెం.AP16TC1661, ఓనర్, డోర్.నెం. 26-2-29, గాంధీనగర్, విజయవాడ.

పైన తెలిపిన మెయిన్ పిటీషన్‌లోను, I.A.No. 174/2025 అనగా పులకందం రామకృష్ణ గారి వారసులను మెయిన్ పిటీషన్‌లో చేర్చుటకు, అందుపై కల Abatement రద్దు చేయమని దాఖలు చేసిన I.A.No. 173/2025 మరియు అందుపై జరిగిన ఆలస్యమును మన్నించవలసినదిగా దాఖలు చేసిన I.A.No. 172/2025 లోను మీరు 2వ రెస్పాండెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై కేసు మరియు పై పిటీషన్లు **ది.15-07-2025 సం॥** తేదీన వాయిదా అయ్యివున్నవి. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై కేసు మరియు పిటీషన్లు అన్నియు కూడా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

గ్రామ పంచాయతీ, కంచల

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. — **టెండర్ ప్రకటన** — తేదీ.. **2.6.2025**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం కంచల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 6.6.2025వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 2.30.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి... 01-4-2025 నుండి 31.3.2026 వరకు

వ. నెం.	పని పేరు..	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణ కు ఒకరు	రూ. 1000/-
2.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	రూ. 1000/-
3.	మంచినీటి నిర్వహణకు ఒకరు	రూ. 1000/-

గమనిక...1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును.
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ చలమల కవిత,
సర్పంచ్,
కంచల గ్రామ పంచాయతీ.

సం॥ ఎం. జీవన జ్యోతి,
పంచాయతీ కార్యదర్శి,
కంచల, నందిగామ మండలం,

భర్త హత్యకు పిల్లలతో కలిసి భార్య యత్నం

- బావిలో పడేసి బండరాళ్లతో దాడి
- గుణపంతో కుమారుడు, కత్తితో కుమార్తె దాడి
- చనిపోయాడనుకొని పోలీసులకు ఫిర్యాదు
- కేసును ఛేధించి నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం కాలే ఖాన్ పేటలో భర్తపై భార్య, పిల్లలు దాడి చేసిన చంపాలని చూసిన కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. సినిమాను తలపించే విధంగా ఈ కేసు వెనక గుట్టును పోలీసులు రట్టు చేశారు. పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కేసును ఛేదించారు. వివరాల్లోకి వెళితే నలుగురు వ్యక్తులు మాస్క్ లు ధరించి కత్తులు, రాడ్లు తో దాడి చేశారని ఇచ్చిన భార్య ఫిర్యాదును అవాస్తమని తేల్చారు. ఇది భర్తను హతమార్చడానికి భార్య , ఇద్దరు కన్న పిల్లలు పక్క ప్రణాళిక బద్ధంగా వేసిన ప్లాన్ హత్యయత్నంగా నిర్ధారించారు. ఈ కేసు కు సంబంధించిన విచారణ లో పోలీసులకు నిర్ఘాంత పోయే నిజాలు తెలిశాయి. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం సాయి ప్రసాద్, ఉషారాణి అనే దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా కాలేఖాన్ పేటలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం. కుమారుడు బిటెక్ పూర్తి చేయగా కుమార్తె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువును కొనసాగిస్తుంది. పాలవ్యాపారం చేసుకుంటూ ఆనందంగా ఉండే వీరి జీవితంలో రాత్రికి రాత్రే హఠాత్తుగా కొన్ని పరిణామాలు ఎదురయ్యాయి. భార్య ఉషారాణి భర్తతో ఆనందంగా ఉండాలని కోరిక ఉంది. అయితే భర్త సాయి ప్రసాద్ గతంలో జరిగిన సంఘటలతో సూటి పోటి మాటలతో దెప్పిపోడుస్తు భార్యను చీటికిమాటికి వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని పిల్లలతో చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమవుతూ ఉండేది. తన తల్లిని చీటికిమాటికి వేధిస్తున్నాడని తండ్రిపై కోపం పెంచు కున్నారు. తల్లి, సాయి ప్రసాద్ మాటలతో చిత్రహింసలు పడలేక ఇద్దరు పిల్లలతో కలిసి సాయి ప్రసాద్ ను హతమార్చాలని పక్క పథకం రచించింది. మే 31వ తేదీ పనులన్నీ ముగించుకొని నిద్ర పోతున్న సాయి ప్రసాద్ చేతులను, కాళ్ళను మంచానికి కట్టేసి ముఖంపై దిండు వేసి ఊపిరాడకుండా చంపడానికి ప్రయత్నం చారు. సాయిప్రసాద్ స్పృహ కోల్పోవడంతో చనిపోయా డనుకొని భ్రమపడి దేహన్ని ఇంటి ఆవరణంలో ఉన్న బావిలో పడేశారు. భర్తకు స్పృహ రావటంతో కేకలు వేశాడు. కేకలు చుట్టుపక్కల వారికి వినిపిస్తాయని భయపడి బావిలో ఉన్న భర్త పై భార్య, బిడ్డలు పెద్ద బండ రాళ్లతో దాడి చేశారు. సాయి ప్రసాద్ కు ఏమి కాకపోవడంతో ఇలా కాదనుకున్న కుటుంబ సభ్యులు పైకి రావడానికి బావిలోనికి నిచ్చేన వేశారు. పైకి వచ్చిన ప్రసాద్ ను భార్య పక్కనే ఉన్న గునపంతో తలపై గట్టిగా మోదింది. అలాగే తల పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడి కసిని తీర్చుకుంది. దీనికి తోడు కన్నకొడుకు తండ్రిపై గుణపంతో దాడి చేశాడు. స్పృహ కోల్పోయిన ప్రసాద్ మళ్లీ బతుకుతాడేమో అనే భయంతో కూతురు అదే చేయిని కత్తితో అతి కిరాతకంగా, పాశవికంగా మణికట్టు వద్ద కోసి చంపడానికి ప్రయత్నించింది. సాయి ప్రసాద్ పూర్తిగా స్పృహ కోల్పోవడంతో మరణించాడని భ్రమించి భార్య అనుమానం రాకుండా బంధువులకు ఫోన్ చేసింది. పక్క ప్రణాళిక ప్రకారం తల్లి,పిల్లలు సినిమా రచన తరహాలో ఒక కట్టు కథ చెప్పారు. దాని ప్రకారం బంధువులకు పోలీసులకు అనుమానం రాకుండా నమ్మించారు. తల్లి, పిల్లలు పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులకు మొదటి నుండి అనుమానం వచ్చింది. అయితే చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం స్పృహలోకి వచ్చిన సాయి ప్రసాద్ జరిగిన ఉదాంతాన్ని పోలీసులకు వివరించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు తల్లి ఉషారాణి, కుమారుడు ,కుమార్తెను అరెస్ట్ చేశారు. నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టగా జూన్ 16 వరకు రిమాండ్ విధించారు.



సాయి ప్రసాద్ కుటుంబం (ఫైల్)

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మండల స్పెషల్ ఆఫీసర్ గుమ్మా రమేష్ కోరారు. గుడ్లవల్లేరు మండలంలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమీక్షలో వివిధ సర్వేల యోగా, ఈ కేవైసీ, వాహన మిత్ర ప్రోగ్రెస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు .అన్ని అంశాలలో మండలం ముందంజలో ఉండాలని సూచించారు. అలాగే గ్రామంలో పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసే విధంగా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ విజయ సారధి, హౌసింగ్ ఏఈ ఆలమూరి నరేంద్ర, పంచాయతీ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, ఎలీషా రావు, జయలక్ష్మి, విజయ్, రాజేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-మోపిదేవి : ఉత్తర చిరువోలు లంకలోని డ్రైనేజీలో అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక గ్రామంలో అయోధ్య వెళ్లే మురుగు డ్రైనేజీలో మట్టి అక్రమ తవ్వకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ఇక్కడి కొందరు రైతులు తమ చేలో మెరక తీసుకునే పేరుతో అనుమతులు పొంది ఉత్తర చిరువోలులంక – అయోధ్య మురుగు కాలువలో మట్టిని తవ్వేస్తూ భారీ అగాధాల్లాంటి గోతులు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతుల ఆవేదన విన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఇక్కడి పరిస్థితిని తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లి అక్రమంగా మట్టి తవ్వే వారిపై చర్యలు తీసుకోవాలని వీఆర్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



అన్నదాత సుఖీభవ అందజేయాలని ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి కౌలు రైతుకు 20 వేల రూపాయలను వెంటనే కౌలు రైతులు ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు కె. ఏసుదాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ముస్తాబాద్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కౌలు చట్టం మారుస్తామని అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికీ ఇస్తామని చెప్పిందన్నారు. శాసనసభలో శాసనమండలిలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు కానీ వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా అన్నదాత సుఖీభవ 20వేల రూపాయలను ఇవ్వటానికి వ్యవసాయ శాఖ ద్వారా సొంత భూమి కలిగిన రైతుల వివరాలు సేకరిస్తున్నారన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం భూమి కలిగిన యజమానులకే అన్నదాత సుఖీభవ ఇస్తుందేమో అని అనుమానం వస్తుందన్నారు. ఇప్పటికే ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ముందుకు జరుగుతుందని, వర్షాలు ప్రారంభమైన కాబట్టి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు వెంటనే కౌలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.



ముస్తాబాద్ లో ఆందోళన చేస్తున్న కౌలుదారులు

అధిక దిగుబడినిచ్చే ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రైతులు అధిక దిగుబడి నిచ్చే ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని కెవికె ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ వి. మంజువాణి అన్నారు. బుధవారం దేవరపల్లిలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన పంటలైన కూరగాయలు,పసుపు, కంద, అరటి, ఆయిల్ ఫామ్ మొదలైన అధిక దిగుబడి ఇచ్చి లాభాలు చేకూరే పంటలను పండించాలని ఆమె రైతులకు వివరించారు. రైతులతో నిర్వహించిన సమావేశంలో డి ఆర్ సి డి ఓ ఏ జ్యోతిరాణి, డి ఆర్ సి ఏవో పద్మ, ఏ డి ఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి జి. నాగేశ్వరరావు,ఉద్యాన శాఖ అధికారి చందు జోసెఫ్ సుందరం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం నుంచి జి కృష్ణవేణి పాల్గొని వ్యవసాయంలో మెలకువలు రైతులకు వివరించారు. పంటలలో అధిక దిగుబడి పొందడానికి విత్తన శుద్ధి, మట్టి నమూనా పరీక్షలు మొదలైన వాటి గురించి రైతులకు వివరించారు. ఆయిల్ ఫాం పరిశోధన కేంద్రం నుంచి డాక్టర్ కళ్యాణ్ బాబు తదితరులు పాల్గొని రైతులతో చర్చలు నిర్వహించారు..

విద్యార్థికి నగదు బహుమతి

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూలులో ఈసంవత్సరం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అఖిల్‌కు పెనమలూరు నియోజకవర్గ యువ నాయకులు బోడె వెంకట్ రామ్ నగదు బహుమతి అందించారు. విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ ఉన్నత చదువుల కోసం 20 వేల రూపాయల నగదు అందించారు.



నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

జీవనోపాధి అవకాశాల మెరుగుదలకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధి అవకాశాల మెరుగుదలకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ స్వయం సహాయక సంఘాల జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీ శక్తి, సిబిఎఫ్, ముద్రా, పీఎంఈజీపి, ఎంఎస్ఎంఈ తరహా పథకాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో మంచి పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి తిరిగి వారు వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంక్ లింక్డ్ పథకాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే ఆయా పథకాలకు గుర్తించిన లబ్దిదారులకు చెందిన యూనిట్లు గ్రౌండింగ్ అయ్యే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే వ్యాపారాలు చేసుకుంటూ వాటిని విస్తరించుకునే ఆలోచనలో ఉన్నవారికి సహకారం అందించి మరింత రుణ సదుపాయం కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా కొత్తగా వ్యాపారాలు చేయాలనుకునే మహిళలకు వారి ఆసక్తులకు అనుగుణంగా పెట్టదలుచుకున్న యూనిట్లపై అవగాహన కల్పించాలన్నారు.వారికి వ్యాపార మెళకువలపై శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఉత్పత్తి చేసిన వస్తువుల అమ్మకాల మార్గాలను చూపాలని, ముఖ్యంగా ఆన్లైన్ విధానంలో తమ ఉత్పత్తులను ఎలా అమ్ముకోవాలో అవగాహన కల్పించాలన్నారు. .ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్ గురువారం ఉదయం 7:30 గంటలు నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనగర్ కాలనీ మొత్తం, బస్టాండ్ ఏరియా, విద్యానగర్ .మల్లికార్జున స్కూల్ రోడ్డు. మదర్ తెరిసా కాలనీ, ఎండిఓ ఆఫీస్ ఏరియా,బుద్ధవరం రోడ్డు, మెయిన్ రోడ్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. కావున గృహ వినియోగదారులు అందరూ సహకరించాలని వారు కోరారు.

వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేడ్, 2 శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మిత్రలాభం ఆవశ్యకతను గూర్చి వివరించారు. కోవిడ్ 19 నివారణ చర్యల జాగ్రత్తలు తీసుకోవాలని గ్రంధాలయ అధికారిని వాణి సూచించారు. అనంతరం మ్యూజికల్ చైర్స్ ఆడించారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర అనే అంశముపై చిత్రలేఖనం, అమరావతి అనే అంశముపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం సాత్విక్ యోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగా గురువు జి. కృష్ణ విద్యార్థులకు యోగా సనాలు నేర్పించారు. గ్రంథాలయాధికారి బి.రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

బక్రీద్ నిర్వహణపై సమావేశం

ప్రజాశక్తి – గుడివాడ : బక్రీద్ పండుగ ప్రభుత్వ పర్వంగా అందించే కార్యాక్రమలపై బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం మస్జీద్ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశాల మేరకు బక్రీద్ సందర్భంగా గోవులను, ఒంటెలను బలి ఇవ్వకూడదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై జంతుహింస నివారణ చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, 2టౌన్ సిఐ నాగప్రసాద్, వివిధ మస్జీద్‌ల కమిటీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జెవివి గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ సమావేశం డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో జనవిజ్ఞాన వేదిక పట్టణ శాఖ కొండపల్లి అధ్యక్షులు ఎస్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి శీతారామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ శాఖ 1988వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత 37 సంవత్సరాల నుండి జెవివి ఆధ్వర్యంలో శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉందన్నారు. ప్రధానంగా సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానం ప్రచారం చేయడం శాస్త్రీయ దక్పథానికి పెంపొందించడానికి కృషి చేస్తుంది అన్నారు. ప్రపంచ శాంతికి, సామాజిక అభివద్ధికి, సాంస్కృతిక వికాసానికి కృషి చేయాన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివిలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరపు కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో జెవివి సభ్యులుగా చేరండి, శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పాటు పడండి అంటూ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా సభ్యులు ఏ ఎలమందయ్య, జెవివి సభ్యులు ఎస్ వి ఎస్ స్ ప్రసాద్, చేతన్ మురళి పాల్గొన్నారు.



9న కొండపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీగా ఏర్పడి మొట్టమొదటిసారిగా 2021 నవంబర్‌లో ఎన్నికల జరగ్గా కొండపల్లి మున్సిపాలిటీకి ప్రజలు ఇచ్చిన విభిన్న తీర్పుతో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేటికీ ముగియలేదు. మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులకు, ప్రజలకు ఒక తీపి కబురు అందింది. కోర్టు ఆదేశాల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఈ నెల 9న ఉదయం 10 గంటలకు కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

జొమోటో కార్మికులపై కేసులు వెనక్కి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: జొమోటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులపై ఇచ్చిన తప్పుడు పోలీసు ఫిర్యాదులను వెనక్కి తీసుకోవాలని, బ్లాక్ చేసిన జొమాటో ఐడి లను తిరిగి పునరుద్ధరించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. జొమాటో కార్మికులకు పీక్ హావర్స్‌లో పే అవుట్ రూ.15 ఇవ్వాలని, నాన్ పీక్ హావర్స్‌లో రూ.10 ఇవ్వాలని, రెస్టారెంట్ వెయిటింగ్ టైం నిమిషానికి ఒక రూపాయి ఇవ్వాలని, ఆర్డర్స్ టార్గెట్ ను 22 నుండి 18కి తగ్గించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని జొమోటో కంపెనీ ప్రతినిధులతో గత సంవత్సర కాలంగా విన్నవిస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం చేయలేదని, గత్యంతరం లేక గుంటూరులో పనులు నిలుపుదల చేశారని వారికి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ మద్దతు తెలియజేస్తున్నదన్నారు. సమస్యలు పరిష్కారానికై కార్మికులతో చర్చించేందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులు సమస్య పరిష్కరించకపోగా కార్మికులపై తప్పుడు పోలీసు కంప్లైంట్లు ఇచ్చి సమస్యను పెద్దది చేస్తున్నారని విమర్శించారు. వెంటనే జొమోటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా జొమోటో కార్మికులు ఆందోళనకు పూనుకుంటారని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించమని నిరసన తెలియజేస్తున్న జొమోటో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా తప్పుడు కంప్లైంట్ లు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. కంపెనీ ప్రతినిధులు కార్మికులు ఇచ్చిన డిమాండ్లను కంపెనీ యాజమాన్యం దష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించకపోగా కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు., వెంటనే కార్మికులపై ఇచ్చిన తప్పుడు పోలీస్ కంప్లైంట్ వెనక్కి తీసుకోవాలని, ఎవరైతే కార్మికుల ఐడీలు బ్లాక్ చేశారో వెంటనే వారి ఐడీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

అమ్మో... జూన్

- తల్లిదండ్రులకు ఫీజులు, రైతులకు పెట్టుబడుల టెన్షన్
- పెరిగిన ఖర్చులు...పెరగని ఆదాయం.



జూన్... అందరినీ కలవరపెడుతోంది. నెలసరి ఖర్చులతో పాటు స్కూళ్లు, కాలేజీ ఫీజులు, యూనిఫాం, పుస్తకాల కొనుగోళ్లు తలుచుకుంటేనే మధ్య తరగతి కుటుంబంలో వణుకు పుడుతోంది. ఎంతలేదన్నా రూ.50 వేలకు పైగానే అప్ప చేయాల్సి వస్తుందేమోనన్న దిగులు పట్టుకుంది.

ప్రజాశక్తి-వత్సవాయి: జూన్ నెల ప్రారంభం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. పేద, మధ్యతరగతి ఉద్యోగం నుంచి రైతులు, సగటు జీవులు, తమ పిల్లలను చదివించుకునేందుకు లెక్కల్లో మునిగితేలుతున్నారు. రైతుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంది. ఇటు చదువులు అటు వ్యవసాయం పెట్టుబడులకు ఒకేసారి సొమ్ము సిద్ధం చేసుకోవాల్సి రావడంతో తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో జూన్ మాసం అంటేనే సామాన్య మధ్యతరగతి ప్రజలు హడలెత్తిపోతున్నారు. విద్యాసంస్థల్లో అత్యధికం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫీ'జులం' ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్పులు చేసేందుకు వెనుకాడటం లేదు. పిల్లల ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ కోసం కనీసం 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు చేతిలో ఉంచుకోవాల్సి వస్తుంది. పెరిగిన పుస్తకాల ధరలు గత ఏడాది 60 రూపాయలు ఉన్న నోటు పుస్తకం ద్వారా ఈ ఏడాది 75 రూపాయల పైమాటే. గతాడాది ఆరో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలకు, పెన్నులు, అట్టలు వేసే పేపర్లు అన్నీ కలుపుకొని 6500 వరకు ఖర్చయితే ఈ సంవత్సరం కనీసంగా 9 వేల వరకు వెచ్చించాల్సిన పరిస్థితి ఉంది. స్కూల్ బ్యాగు, బూట్లు, లంచ్ బాక్స్ తదితరాల గురించి చెప్పనక్కర్లేదు. విద్యార్థుల రవాణాకు సంబంధించిన చార్జీలు సైతం యాజమాన్యాలు పెంచేశాయి. అధిక ఫీజులపై విద్యాశాఖ అధికారి ఎల్.నాగరాజు నాయక్‌ను వివరణ కోరగా ఇప్పటికే అన్ని విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎక్కడైనా ఫీజులు కోసం బలవంతం పెడితే ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల్నే వసూలు చేయాలని తెలిపారు.

అదనపు భారం

బొడ్డు శేషయ్య, సింగవరం

గత ఏడాది మా అబ్బాయి ఐదో తరగతి ఫీజు 15 వేలు కట్టాం. ఇప్పుడు ఆరో తరగతికి 20 వేలు చెల్లించాలని యాజమాన్యం చెబుతుంది. బస్సు ఇతర ఖర్చు నిమిత్తం 5 వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. ఒక సంవత్సర కాలంలోనే 5 వేల రూపాయలు పెంచారు. పిల్లల చదువులకు అప్పులు చేయాల్సి వస్తుంది.

ఆర్థికంగా తట్టుకోలేకపోతున్నాం : సోమా రవి

ప్రస్తుత రోజుల్లో పిల్లలను చదివించాలంటే ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఏడాదికి ఏడాది ఫీజులు పెంచేస్తున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి సారించలేకపోవడం బాధాకరం. గత సంవత్సరం పత్తి వేశాం. పరిస్థితి దారుణంగా ఉంది. భవిష్యత్తు ఆందోళనకరంగా కనిపిస్తుంది. చదువును మధ్యలో ఆపలేక ఖర్చులు భరించలేక సతమతమవుతున్నాం.

సుపరిపాలనకు ఏడాది పూర్తి : ఎంపి



కేక్ కట్ చేస్తున్న మంత్రి మనోహర్, ఎంపి చిన్ని


ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రాష్ట్రంలో దుర్మార్గ రాక్షస పాలన నుంచి విముక్తి పొంది ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయ్యిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్రంలో ఆరాచక పాలన సాగించిన వైసిపి మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తి కావటం పాటు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్క్యూబ్రిడ్జి ఇస్కాన్ టెంపుల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. రాష్ట్రాభివద్ధి, ఎన్డీయే కూటమి ఐక్యమతం తెలిసే విధంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు రాష్ట్రాన్ని అభివద్ధి బాటలో నడిపే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజల ఆనందంలో భాగం కావాలని జనసేన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ముగ్గుల పోటీల్లో రాష్ట్రాభివద్ధి ఎన్డీయే కూటమి ఐక్యమత్యాన్ని తెలిపే విధంగా ముగ్గులు మహిళలు వేయటం చాలా సంతోషంగా వుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు , అగ్నికుల క్షత్రియ సంక్షేమ అబివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరెపి ఈశ్వర్, 16 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, డివిజన్ అధ్యక్షుడు రత్నం రమేష్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు గన్నే ప్రసాద్ (అన్న), ఏపీఐఐసీ డైరెక్టర్ మండల రాజేష్, జనసేన నాయకులు హరిప్రసాద్ పాల్గొన్నారు.

యోగా శిక్షణ

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో యోగా శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, రమణ, బాబుప్రసాద్, మోహన లక్ష్మీ పాల్గొన్నారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో యోగ శిక్షణ తరగతులకుఉపాధ్యాయులు హాజరుకావాలని మండల విద్యాశాఖ అధికారి ధారావత్తు రవీంద్ర నాయక్ తెలిపారు. జగ్గయ్యపేట: పట్టణంలోని గెంటెల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగ్గయ్యపేట మండలంలోని ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన యోగా శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి యల్ చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో యల్ చిట్టిబాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దటానికి యోగా సరైన జీవన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట: భూ యాజమాన్యంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు గ్రామసభల ద్వారా ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ హేమ ప్రసాద్ కు బుధవారం కౌలు రైతు సంఘం విస్సన్నపేట మండల అధ్యక్షులు పులిబళ్ల ఏడుకొండలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 వ్యవసాయం సీజను ప్రారంభమైందని, కౌలు చేసుకుంటున్న ప్రతి రైతుకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారిని పంట బీమా సౌకర్యం కల్పించాలని, ఈక్రాప్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మీ నాగరాజు, రైతు సంఘం మండల అధ్యక్షులు గెద్దల రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, యువజన సంఘం మండల నాయకులు ఆడిమిల్లి కిషోర్, నక్క చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** మండలంలోని కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల మండల కన్వీనర్ పంబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ సభలు పెట్టి కౌలు రైతులను గుర్తించి భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతుల గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు రూపాయలు పెట్టుబడి సహాయం కౌలు రైతులకు అందించాలని,వాస్తవ సాగుదారులు పేరుతోనే ఈ క్రాఫ్ నమోదు చేయాలని, భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటకు ఈ క్రాఫ్ చేయాలని,కౌలు రైతుల, సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్ఐ దివ్య ప్రసాద్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి.ఆనందరావు, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, కౌలు సంఘం నాయకులు భరోతు కేవళ, జి.తిరపతరావు, సుందరయ్య, రామకృష్ణ, టి. కోటేశ్వరరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.



విస్సన్నపేటలో...



ఎ.కొండూరులో...

మసులా బీచ్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం

- నేటి నుండి 8వ తేదీ వరకు నిర్వహణ
- తొలిరోజు జాతీయ స్థాయి క్రీడా పోటీలు
- రెండో రోజు స్టేజ్ ఈవెంట్లు
- ప్రత్యేక ఆకర్షణగా గేట్ వే ఆఫ్ అమరావతి ఐకాన్





ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : 'ఇది మన ఊరు.. మన పండుగ' నినాదంతో ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు మచిలీపట్నం మంగిన పూడి సముద్ర తీరం వద్ద నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్ట్ - 2025కు సర్వం సిద్ధం చేశారు. పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కష్ణాజిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విస్తత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. బీచ్ ఫెస్టివల్ లో భాగంగా ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉండనుంది. ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశారు. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60 అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరించనున్నారు. 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో వాటర్ స్పోర్ట్స్ ను ప్రారంభించనున్నారు. 6వ తేదీ సాయంత్రం నుండి తెలుగు సినీ కళాకారులతో సాంస్కతిక కార్యక్రమాలు, తెలుగు వారి రుచులు, ప్రత్యేకంగా బందరు రుచులు, ఇక్కడి సంస్కతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే భారతదేశంలో ప్రత్యేకమైన రుచులతో కూడిన ఆహార పదార్థాలతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు, ఫెస్టివల్ కు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ నేతత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ నేతత్వంలో పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ వే ట్రాఫిక్ ను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్ట్‌కు సంబంధించి ప్రతి కార్యక్రమాన్ని కూడా లైవ్ టెలికాస్ట్ చేయనున్నారు. సముద్ర స్నానాలకు వెళ్లే వారికి మెరైన్ అధికారులు సహకారం అందిస్తున్నారు. మసులా బీచ్ ఫెస్టివల్ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నారు.



12వ బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ : 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ జరుగనుంది. ఈ ఛాంపియన్ షిప్ లో 24 రాష్ట్రాల నుండి పురుషుల, 21 రాష్ట్రాల నుండి మహిళల జట్లు పాల్గొనున్నాయి. సుమారు 600 మంది క్రీడాకారులు, నిర్వహకులు ఈ టోర్నిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో టోర్ని జరుగనుంది.

రాష్ట్రంలో తొలిసారిగా సీ కయాకింగ్ స్పోర్ట్స్ : 3వ జాతీయస్థాయి కయాకింగ్ పోటీలను రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో నిర్వహించనున్నారు. సుమారు 16 రాష్ట్రాల నుండి సుమారు 600 మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల, నిర్వాహకులు పోటీల్లో పాల్గొనున్నారు.

ఆహ్వానపు బీచ్ వాలీబాల్ పోటీలు : మసులా బీచ్ ఫెస్ట్ - 2025లో భాగంగా ఆహ్వానపు బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో 8 పురుషుల, 4 మహిళల జట్లు పాల్గొననున్నాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు జరుగనున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కష్ణా, గుంటూరు, ప్రకాశం, కడప జిల్లాల నుండి పురుషుల జట్లు, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల నుండి మహిళల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు, నిర్వహకులకు భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఫెస్టివల్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు : ఎస్‌పి

మసూల బీచ్ ఫెస్టివల్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజానీకానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండ కృష్ణాజిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి మంగినపూడి సముద్ర తీరాన్ని సందర్శించే వారు ఏ ఏ మార్గాల ద్వారా రావాలి, తిరిగి ఏ మార్గాలలో వెళ్లాలి అనే అని పలు సూచనలు చేశారు.మంగినపూడి బీచ్‌కు చల్లపల్లి, విజయవాడ, గుడివాడ వైపు ల నుండి వచ్చు వారు మచిలీపట్టణం - ఛిలకలపుడి రింగ్ - చిలకలపూడి రైల్వే గేటు - ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కాలేజీ, తపసిపూడి సిరివేల్లపాలెం, బడ్డీల సెంటరు దత్త ఆశ్రమం మంగినపూడి బీచ్ చేరుకొని నిర్దేశించిన పార్కింగ్ ప్లేస్‌లలో వాహనాలను పార్కు చేయాలన్నారు. భీమవరం, కతివెన్ను, బంటుమిల్లి వైపు ల నుండి వచ్చు వారు పెదపట్నం, కానూరుతాళ్ళపాలెం, బడ్డీల సెంటరు మంగినపూడి బీచ్ కు చేరుకొని పైన తెలిపిన పార్కింగ్ ప్లేస్ లో తన వాహనాలను నిలిపి బీచ్ లోనికి వెళ్లాలన్నారు.ద్వి చక్ర వాహనాల పై వచ్చిన వారు మచిలీపట్టణం వైపు వెళ్ళుటకు, పార్కింగ్ ప్లేస్ నుండి తిన్నగా బడ్డీల సెంటరు మీదుగా ఎడమ వైపు గా మచిలీపట్టణం వెళ్లాలన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, ఇతర అధికారులు

హారికకు ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : జేఈఈ అడ్వాన్స్ 2025లో మంచి ర్యాంకు సాధించిన ఉయ్యూరుకు చెందిన తుమ్మలచర్ల హారికకు ఏజిఅండ్ ఎస్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.20 వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. కళాశాల మైదానంలో బుధవారం అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హారికకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి అభినందించారు. పువ్వు పుట్టగనే పరిమళం వికసించినట్టు హారిక చిన్న నాటి నుండి కష్టపడి చదవుతూ మంచి మార్కులు సాధిం చడంతో పాటు ఇంటర్మీడియట్లో 989 మార్కులు, జేఈఈ అడ్వాన్స్లో మంచి ర్యాంకు సాధించడం ఉయ్యూరుకే గర్వకారణమని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశివరావు కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ఉన్నత విద్యనభ్యసించి పేరు ప్రఖ్యాతులు గడించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని అధ్యక్షుడు సత్తార్, బా పిరాజు, నాగిన్, సలీమ్ ఆకాంక్షించారు.



సచివాలయ ఎఎన్ఎంలకు ప్రమోషన్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ ఆదేశాలతో జిల్లాలో గ్రేడ్ 3, సచివాలయ ఏఎన్ఎం నుండి ఎంపిహెచ్ఎ (ఎఫ్) పదోన్నతులు పొందిన వారికి బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ శర్మిష్ట కౌన్సిలింగ్ నిర్వహించి ఉత్తర్వులు అందించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 247 మందికి పదోన్నతుల ఉత్తర్వులు అందించారు. పదోన్నతుల కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి చేసి 40 రోజులు పూర్తి అయినప్పటికీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఏ ఎన్ ఎం లు పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు.దీంతో స్పందించిన కలక్టర్ పదోన్నతుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించడంతో ప్రక్రియ పూర్తి చేశారు .తమ పదోన్నతుల ప్రక్రియ లో పూర్తి సహకారం అందించిన జిల్లా కలక్టర్, ఏపీ ఎన్జీవో తూర్పు కష్ణా శాఖ సంఘం నాయకులకు ఏ ఎన్ ఎం లు కతజ్ఞతలు తెలిపారు.



ప్రాజెక్టు అధికారి ఎం ఎన్ రాణి

అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాసం

ప్రజాశక్తి-గన్నవరం : అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ప్రాజెక్టు అధికారి ఎం ఎన్ రాణి అన్నారు. బుధవారం ఎండిఓ ఆవరణలో ఉన్న అంగనవాడి ఒకటి రెండు కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిశోర బాలికలకు నాయకత్వ లక్షణాలు గురించి సమర్థత గురించి వివరించారు. అదేవిధంగా లింగవివక్షత సమానత్వం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సిడిపిఓ పి వెంకటలక్ష్మి సూపర్వైజర్ నాగ పద్మావతి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు

కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన అంతమై కూటమి నేతృ త్వంలోని సుపరి పాలన మొదలై యాడాది పూర్తి అయిందని తెలుపుతూ అవనిగడ్డలో టిడిపి జనసేన కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి శ్రేణులు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీగా రాజీవ్ గాంధీ సెంటర్ కు చేరుకోగా జనసేన నేతలు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నేతత్వంలో రాజీవ్ గాంధీ సెంటర్ కు చేరుకున్నారు. అక్కడ కూటమినేతలతో కలిసి రాజీవ్ గాంధీ సెంటర్ నుంచి కోర్టు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం గాంధీ క్షేత్రంలో సుపరిపాలన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా ఈ పోటీలను ఎమ్మెల్యే సతీమణి మండల విజయలక్ష్మి ప్రారంభించగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు మండ లి వెంకట్ రామ్ పర్యవేక్షించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంక టేశ్వరరావు, కూటమి నాయకులు శీలం అశ్విని కుమార్, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, యాసం చిట్టిబాబు పాల్గొన్నారు

డిఎస్‌సి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు జిల్లా పరిధిలో జరగనున్న మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా పరిధిలో జరగనున్న ఏపీ మెగా డీఎస్సీ-2025 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో 7 పరీక్ష కేంద్రాలలో 1,208 పోస్టులకు వివిధ సెషన్ల వారీగా ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు కంప్యూటర్ ఆధారిత మెగా డీఎస్సీ పరీక్షలు జరుగుతాయన్నారు. శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నందమూరు, అయాన్ డిజిటల్ జోన్ ఐడిజెడ్, కానూరు, వెలగపూడి రామకష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్, కానూరు, ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కానూరు, ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, గంగూరు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు, శ్రీ విజయ దుర్గ ఐటి ఇన్ఫో సొల్యూషన్స్, కానూరు వంటి పరీక్షా కేంద్రాలలో మెగా డీఎస్సీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాలలో పరీక్షలు సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

ముఖ్యంగా జరిగేవి కంప్యూ టర్ ఆధారిత పరీక్షలు కనుక పరీక్షా కేంద్రాలలో విద్యుత్కు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు సైతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆయా పరీక్ష కేంద్రాలకు అభ్యర్థుల రాకపోకల నిమిత్తం రవాణా సౌకర్యం కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలో ఏ విధమైన జిరాక్స్ సెంటర్లు తెరవకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో బుధవారం కష్ణాజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 36 మంది రక్తదానాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ టీ విజయసారథి, బి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, ఎస్ ఆర్ జి ఇ సి సలహాదారులు డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వై టి సి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి భవిరి శంకర్ పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన అవసరం

ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు కార్తీక్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: క్రానిక్ అబ్జక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) సకాలంలో గుర్తించకపోతే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని, శ్వాస సంబంధిత సమస్యలు, ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు టి.కార్తీక్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన బుధవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన పాల్గొని "క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్" అంశంపై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా శ్వాస సంబంధిత వ్యాధుల్లో సిఓపిడి ప్రధానమైందని, ఇదొక దీర్ఘకాలిక శ్వాస సంబంధిత వ్యాధి అని తెలిపారు. సిఓపిడి రెండు ప్రధాన శ్వాస సంబంధిత వ్యాధుల సమ్మేళనం అన్నారు. ఈ వ్యాధులకి ధూమపానం, వాయు కాలుష్యం, పొగబారిన వాతావరణంలో జీవించడంతో పాటు వంశపారంపర్యం కూడా ప్రధానమైన కారణాలన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి ఊపిరితిత్తులని నెమ్మదిగా దెబ్బతీస్తుందని ఫలితంగా శ్వాస తీసుకోవడం కష్టమవడం, ఉబ్బసం, దగ్గు, ముక్కు మూసుకుపోవడం, శరీర బలహీనత, శ్వాస తీసుకునేటప్పుడు శబ్దం వంటి లక్షణాలు కలుగుతాయన్నారు. ధూమపానం పూర్తిగా మానివేయడం, శ్వాస నాణ్యత మెరుగుపరుచుకోవడం, పరిశుభ్రమైన వాతావరణంలో జీవించడంతో ఈ వ్యాధిని నివారించవచ్చని పేర్కొన్నారు. సిఓపిడి బారిన పడినవారు చికిత్సగా ఇన్హేలర్లు వాడటం, శ్వాస వ్యాయామాలు చేయడంతో పాటు కొన్నిసార్లు ఆక్సిజన్, అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకుంటే సిఓపిడిని చాలావరకు నివారించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురు ప్రశ్నలడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



మాట్లాడుతున్న వైద్యులు కార్తీక్



ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: విజయవాడలోని గుణదలకు చెందిన కామినేని శరత్, కామినేని సంపత్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తమ తల్లిదండ్రులు కామినేని సుబ్రహ్మణ్యేశ్వరరావు, బసవ కుటుంబ మారుతీ బాయి జ్ఞాపకార్థం శంకర నేత్రాలయ (చెన్నై) సహకారంతో గుణదలలోని కమ్మ సేవ సంఘం విద్యార్థి వసతి గృహంలో ఉచిత మెగా కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కమ్మ సేవ సంఘం విద్యార్థి వసతి గహం మేనేజ్‌మెంట్ ప్రభాస్, సంపత్, సూరిబాబు, కామినేని సంపత్‌ల చేతుల మీదుగా కమ్మ సేవ సంఘం విద్యార్థి వసతి గహంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు ఈ నెల 8వ తేదీ నిర్వహిస్తామని, కంటి శుక్లం (క్యాటరాక్ట్) సమస్యలు ఉన్నవారికి ఈ నెల 6 నుండి 11 వ తేదీ వరకు గుణదలలోని రామ్ సినిమాస్ వద్ద ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ఇంచార్జి భానుప్రకాష్ రెడ్డి ఎద్దుల తెలిపారు. అర్హులైన రోగులకు ఉచిత కంటి అద్దాలు మరియు ఔషధాలు కూడా అందిస్తామన్నారు. కామినేని సంపత్ మాట్లాడుతూ, తమ తల్లిదండ్రుల స్మృతిలో ఉచిత మెగా కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నామని గుణదల మరియు సమీప ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కమ్మ సేవ సంఘం విద్యార్థి వసతి గహం సభ్యులకు, రామ్ సినిమాస్ అధినేత ఎలమంచిలి రామచంద్రరావులకు ధన్యవాదాలు తెలిపారు.

చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వార్డు పర్యటన భాగంగా బుధవారం పట్టణంలోని 22వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మంచినీటి సరఫరాకు సంబంధించి పైపులైన్లు, హ్యాండ్ బోర్లు తదితర అంశాలను గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించుటకి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, నూకల సాంబ శివ రావు, మున్సిపల్ ఏఈ ప్రవీణ్, సచివాలయ సిబ్బంది, సిసి తాజుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

8న ఉచిత చేప మందు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఉబ్బసం, దగ్గు, శ్వాసకోస వ్యాధిగ్రస్తులకు మృగశిర కార్తెలో వేసే చేప మందు ఈ నెల 8న కొండపల్లిలోని ఆరు పంపులు సెంటర్ మునసబు ఇంటి ఎదురు ఉచిత చేప మందు పంపిణీ చేయనున్నట్లు హజీ హకీం మహమ్మద్ యూసఫ్ అలీ కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. గత 75 సంవత్సరాల పైనుండి యూసఫ్ ఆలీ ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు మగశిర కార్తి ప్రవేశం రోజున శాపమందును పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఆయన కాలధర్మం చెందడంతో గత 30 సంవత్సరాల నుండి వారి జ్ఞాపకార్థం గా చేప మందును ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నట్లు వారి మనవళ్లు మహమ్మద్ మసూద్ ఆలీ జిన్నా మహమ్మద్ మహమూద్ అలీ లు తెలియజేశారు. చేప మందు కోసం వచ్చేవారు ప్రాణం ఉన్న బురద మట్ట చేపలను లేదా కోరమేను చేపపిల్ల తెచ్చుకోవాలని సూచించారు. శాఖాహారులకు అను పానంతో ఈ మందు ఇస్తారని తెలిపారు.

యుటిఎఫ్ సేవలు

ప్రజాశక్తి- నందిగామ: నందిగామ రైతుపేటలోని కంచర్ల సుబ్బారావు (యూటీఎఫ్) భవన్‌లో యుటిఎఫ్ బృందం బదిలీలకు దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లకు మంగళవారం రాత్రి 12 గంటల వరకు బుధవారం ఉదయం 7 గంటల నుండి ఉపాధ్యాయులకు ముమ్మరంగా వెబ్ ఆప్షన్స్‌లో రెండు కంప్యూటర్ సిస్టమ్స్ మీద ఉచిత సేవలు అందించారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, జిల్లా కౌన్సిలర్ గుంటి జక్క నాచార్యులు, నందిగామ మండల కోశాధికారి గడ్డం లక్ష్మీనారాయణ, దేవర శ్రీనివాసరావు, బి. సీతారాం నాయక్ తదితరులు సహకరించారు.

పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన


విజేతలను అభినందిస్తున్న ఎంఎల్ఎ తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 22 వ వార్డ్ కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ అదేవిధంగా మిట్టగూడెంనకు చెందిన గొట్టే ఉపేంద్ర కుమారుడు తరుణ్ లు పట్టణంలో ఐ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ శిక్షణ పొందారు. మే 30వ తేదీ, జూన్ 1వ తేదీన ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ 93 కేజీల విభాగంలో సురేష్ ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) ను, తరుణ్ సబ్ జూనియర్స్ 53 కేజీల విభాగంలో మూడవ స్థానంలో (బ్రౌన్జ్) మెడల్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌ను విజేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ వారిని మెడల్స్ వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేటకు చెందిన ఐ జిమ్ వారు ఇతర రాష్ట్రాలకు పోటీలకు వెళ్ళి అక్కడ గెలుపొంది జగ్గయ్యపేటకు పేరు తీసుకొనిరావడం చాలా సంతోషంగా ఉందని, ఇది జగ్గయ్యపేటకు చాలా గర్వకారణమని తెలియజేస్తూ క్రీడలు పిల్లల మానసిక ఉల్లాసానికి మరియు జీవిత గమ్యాలకు సోపానాలని తెలియజేస్తూ ఐ జిమ్ నుంచి జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ లో పథకాలు సాధించిన క్రీడాకారులు సురేష్, తరుణ్ మరియు జిమ్ యాజమాన్యం దొడ్డ దినేష్, కోచ్ సూరేపల్లి కొండ (బంగిరి) లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించారు. ఈ కార్యక్రములో 18వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, నలజాల రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



8 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తిరువూరు

గంజాయి తరలిస్తున్న యువకులు పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలోని సీలేరు నుండి బైక్‌పై ముగ్గురు యువకులు గంజాయి తీసుకుని విజయవాడ వస్తున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ సత్య నారాయణ తహశీల్దార్ లక్ష్మి, సిబ్బందితో కలిసి సరిహద్దు చెక్ పోస్టు అష్టలక్ష్మీ దేవాలయం వద్ద అడ్డుకుని వారి వద్ద నుండి సుమారు రూ.40 వేలు విలువైన 8 కిలోల గంజాయిని, బైక్ ను స్వాధీనపరచుకుని వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ముగ్గురు యువకులలో ఒకరు బాలుడైనందున అతన్ని జువనైల్ హెూంకు తరలించగా మిగిలిన ఇద్దర్ని తిరువూరు కోర్టులో హాజరపరిచామని చెప్పారు. వీరిలో తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన మద్దిరాల లోకేష్ కాగా ఖమ్మం జిల్లా, మధిర పట్టణానికి చెందిన కళ్యాణపు వంశీ అని వెల్లడించారు. ఎవరైనా మాదక ద్రవ్యాలను రవాణా చేసినా, వినియోగించినా, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

ఫెర్రి ఇసుక రీచ్‌కు అనుమతులివ్వాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం


ఫెర్రి ఇసుక రీచ్ మూసివేయడంతో రేవులో పనిచేస్తున్న కార్మికులకు పనులు లేక ఉపాధిని కోల్పోయి, వందలాది కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని ఈ ఇసుక రేవులో పనులు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి నిరుపేద పల్లెకారు కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇసుక రేవులో ఈ కార్మికులు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని స్థానిక సిపిఐ, ఎఐటియుని, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి చిన్నచిన్న పడవలతో ఇసుక పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మత్స్యకారులకు యధావిధిగా పనులు చేసుకునేందుకు అవకాశం కల్పించి వారికున్న ఉపాధి అవకాశాలను ఎట్టి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు ఎఐటియుసి నాయకులు జి రాము స్థానిక నాయకులు ఎన్ రాజు, నాగరాజు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



పలుచోట్ల వైసిపి నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: సూపర్ సిక్స్ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన క్రమంలో కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని 40వ డివిజన్ భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ నాగయ్య హోటల్ సెంటర్ వద్ద గల వైయస్ఆర్ విగ్రహం వద్ద వెన్నుపోటు దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ముందుగా వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌తో పాటు నగర్ మేయర్ రాయిన భాగ్యలక్ష్మి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాదయాత్రగా విద్యాధరపురంలోని పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు వెళ్లి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. విజయవాడ తూర్పులో ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్కిల్-3 కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. విజయవాడ సెంట్రల్‌లోని సత్యనారాయణపురంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లాది విష్ణు పాల్గొన్నారు. **మైలవరం:** మైలవరంలో మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగిరమేష్ ఆధ్వర్యంలో ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ అబ్దుల్ దర్యాకు అందజేశారు. **జగ్గయ్యపేట:** ఎన్టీఆర్ జిల్లా పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి ఎమ్మార్వో మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. **తిరువూరు:** వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ నలగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుండి తరలి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు తిరువ రు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి రెవెన్యూ డివిజన్ కార్యాయంలో ఆర్డీఓ మాధురీకి వినతిపత్రం అందజేశారు. **నందిగామ:** నందిగామలో వైసీపీ ఆధ్వర్యంలో ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు నిరసన ర్యాలీ చేశారు.


మైలవరంలో...


విజయవాడలో...


హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వానికి

ప్రజలే బుద్ధి చెబుతారు

- 'వెన్నుపోటు దినం' నిరసనలో వైసిపి నేతలు


అవనిగడ్డలో...


పామర్రులో...


కంకిపాడులో...

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని హెచ్చరించారు. గన్నవరంలో వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి ముగ్గురూ కలిసి ప్రజలను మోసం చేశారన్నారు. జగన్ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఇస్తా అని చెప్పారని, 12 నెలల కాలంలో లక్ష 51వేల కోట్లు అప్పు చేసారని ధ్వజ మెత్తారు. ఉచిత బస్సు తుస్సు మంది అన్నారు. సంక్రాంతిలోపు రోడ్లు పూర్తి చేస్తామని చెప్పారని, రోడ్ల మీద తిరిగితే నడుం నొప్పులు వస్తున్నాయన్నారు. గన్నవరంలో తప్పుడు కేసులు లేవని చర్చకు సిద్ధం అన్న నేత చర్చకు రమ్మంటే పారిపోయాడని అన్నారు. ఈ కార్యక్రమంలో శివభరత్ రెడ్డి, ఎలిజిబెత్ రాణి, శివ నాగరాజుకుమారి,, నీలం బాలు, ఆర్ వి ఆర్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడదివాడలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. తొలుత జగన్నాధపురంలోని నిమ్మగడ్డ విడిదిల్లు వద్దకు నియోజకవర్గ పార్టీ నాయకులు చేరుకున్నారు. ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి. నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నాయకులు పాలేటి చంటి, రామ్మోహన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ, వెన్నుపోటు దినం నిరసనల జిల్లా సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మచిలీపట్నం వైసీపీ ఇన్చార్జి పేర్ని కష్ణమూర్తి కిట్టు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పోలీసులకు వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అనుమతి లేని రోడ్డు మార్గాన్న వెళ్లొద్దని పోలీసులు నివారించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం అందజేశారు. నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ,షేక శిలార్ దాద,లంకె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, సర్పంచ్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు నియోజకవర్గవైసిపి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కూటమి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలపై కంకిపాడు మండల డిప్యూటీ తాసిల్దార్ వినతిపత్రం అందించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలో కూడా పార్టీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, జిల్లా పార్టీ పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, కోడూరు, చల్లపల్లి, ఘంటసాల జడ్పిటిసి సభ్యులు చింతలపూడి లక్ష్మీనా రాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పామర్రు** : వెన్నుపోటు దినం కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్యేఅనిల్ కుమార్ ఆధ్వర్యంలో పామర్రు తాసిల్దార్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. తొలుత వైయస్సార్సీపి నియోజకవర్గ కార్యాలయం దగ్గర నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, పంచాయతీ ఉపసర్పంచ్ దేవి రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీలో ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : ఉన్నత విద్యా మండలి ప్రవేశపెట్టిన డ్యూయల్ డిగ్రీ విధానంలో ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు తీవ్ర భారంగా మారనుందని వెంటనే ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించి, సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణజిల్లా కార్యదర్శి ఎస్.సమరం బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో అమలవుతుందని, ప్రారంభం నుండి చదివే చదువుకు చేసే ఇంటర్న్‌షిప్‌కు సంబంధమే లేకుండా పోయిందన్నారు. విద్యార్థులను ఇంటర్న్‌షిప్ పేరుతో రొయ్యల కంపెనీలు, పార్లే బిస్కెట్ కంపెనీ, స్విగ్గీ, జుమాటో, డి-మార్ట్, ఫ్లిప్‌కార్ట్ ఇంకా అనేక చిన్న చిన్న పరిశ్రమల్లో పనిచేయించడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన డ్యుయల్ డిగ్రీ విధానంలో మూడు సంవత్సరాలలో 10 నెలలపాటు ఇంటర్న్‌షిప్ ఇవ్వడం విద్యార్థుల చదవులపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు. రెండవ, నాల్గవ సెమిస్టర్‌లలో సరాసరి 8 వారాలు ఇంటర్న్‌షిప్‌ని కేటాయించడం సరికాదని, ఇంటర్న్‌షిప్‌ను మూడు సంవత్సరాలకు కాకుండా ఒక ఏడాదిలోనే నిర్ణీతసమయాన్ని కేటాయించి నిర్వహించే విధంగా చూడాలన్నారు.



పంట కాల్వలను బాగుచేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : వంటకాలవలలో తూడు, గుర్రపు డెక్క పూడిక తీయటం పూర్తికాలేదని, కొన్ని ప్రాంతాల్లో కాలువలకు పడిన గండ్లను కూడా పూర్తిగా పూడ్చాలేదని బంటుమిల్లి రైతుసంఘం నాయకులు విమర్శించారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం సార్వ పంటకు సాగునీరు ఈ నెల 10వ తేదీన విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఇంతవరకు దెబ్బ తిన్న గేట్లు బాగుచేయలేదని, దెబ్బతిన్న గండ్లు పూడ్చలేదని అన్నారు. ఈవన్నీ చేయకుండా నీరు విడుదల చేస్తే ఏం ఉపయోగం ఉంటుందని అన్నారు. కాబట్టి పనులను రెండు వారాల్లో పూర్తిచేసి నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండలం రైతు సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, కత్తివెన్ను మండల రైతు సంఘం సీనియర్ నాయకులు పుప్పాల నరసింహారావు పాల్గొన్నారు.

పరిహారం కోసం పొగాకు రైతుల ఎదురుచూపు

ప్రజాశక్తి- గన్నవరం : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పొగాకు పంట నష్టపోయిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాల్లోకి వెళితే గన్నవరం మండలం బిబి గూడెం రైతు గొంది వెంకట శోభన చలపతిరావు 4 ఎకరాలలో పొగాకు చేశారు. ఎకరానికి 40 క్వింటాళ్లు దిగుబడి క్వింటాకు 15000 వేలు చొప్పున రేటు పలుకుతుందని ఆశిస్తే.. ఇంతలో అకాల వర్షం వచ్చి పొగాకు తడిసిపోయిందని సుమారుగా ఆరులక్షల రూపాయలు నష్టపోయామని గొంది వెంకట శోభన చలపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బీబి గూడెం రైతు తమ్మిశెట్టి రఘుబాబు 3 ఎకరాలు 30 క్వింటాలు దిగుబడి, గొల్లపల్లి రైతు యనమదల సుబ్బారావు 4 ఎకరాలు వేగా 35 క్వింటాలు పంట చేతికి వచ్చే టైం లో అకాల వర్షం వచ్చి ముంచిందని రైతులు ఆవేదన చేశారు. సుమారు ఒక్కొక్క రైతుకు 6 లక్షల చొప్పున 20 లక్షలు నష్టం వాటిల్లిందని తెలిపారు ప్రభుత్వం తడిసిన పొగాకును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. నిబంధనల పేరుతో అధికారులు పరిహారం రాకుండా చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. నిబంధనలు పక్కన పెట్టి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పార్టీకి వెన్నుపోటు పొడిచింది శివ భరత్‌రెడ్డే : నక్క గాంధీ

ప్రజాశక్తి-గన్నవరం : వైఎస్ఆర్సిపి నుంచి దుట్టా రామచంద్రరావును దూరం చేసి వెన్నుపోటు పొడిచింది శివభరత్‌రెడ్డి అని, అందుకే అతను పాల్గొన్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు నక్క గాంధీ అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్ పిలుపుమేరకు గన్నవరంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు పేర్ని నాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు అల్లుడు శివ భరత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. గన్నవరం రెవెన్యూ కార్యాలయం వద్దకు వచ్చిన గాంధీ ఆందోళనలో ఉన్న శివభరత్ రెడ్డిని చూసి అసహనంతో వెళ్లిపోయారు. వెనక్కి వెళ్ళి పోతన్న ఆయనను మీడియా వారు కలిసి ప్రశ్నించగా దుట్టా రామచంద్రరావుకు, వల్లభనేని వంశీ కి మధ్య తగా దా పెట్టింది, దుట్టాను పార్టీకి దూరం చేసింది భరత్ రెడ్డి అన్నారు. వాళ్ళిద్దరూ కలిసి పనిచేయకపోవడం వల్లే గన్న వరంలో ఓటమి చవిచూడాల్సి వచ్చిందని చెప్పారు. తనని రాజకీయాల్లోకి దుట్టా తీసుకువచ్చారని ఆయన అంటే ఎనలేని అభిమానం ఉందన్నారు. అయితే పార్టీ అభ్యర్థిగా వంశీ ఉండడంతో ఆయన వెంట నడిచామ న్నారు. పార్టీ నాయకులను కలవకుండా చేసి వెన్నుపోటు పొడిచిన భరత్‌రెడ్డి మళ్ళీ ఆందోళనలో పాల్గొనడం బాధ కలిగించిందన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని, గురువారం జిల్లా వ్యాప్తంగా 2.92 లక్షల మొక్కలను నాటే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంక్షేమ శాఖ వసతి గహాల ఆవరణల్లో మొక్కలు నాటాలని సూచించారు. డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి జె అరుణ ఇరువురు సమన్వయం చేసుకుంటూ మొక్కలు నాటే ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రస్తుతం జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న నర్సరీల నుంచి వివిధ రకాల మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. జూన్ 5వ తేదీ నుంచి జరగనున్న మసుల బీచ్ ఫెస్టివల్ ఉత్సవాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గుడ్డతో తయారు చేసిన సంచులను కలెక్టర్ ఆవిష్కరించారు. జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా అటవీ శాఖ అధికారిణి సునీత, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, సోషల్ వెల్ఫేర్ డీడీ షాహిద్ బాబు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు చేరిన సైకిల్ యాత్ర



ప్రజాశక్తి-కంకిపాడు : గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో భాగంగా ప్లాంటేషన్ పై తమిళనాడుకు చెందిన ముత్తుసెల్వన్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేస్తున్న ప్రపంచ సైకిల్ యాత్ర బుధవారం కంకిపాడు చేరింది. కంకిపాడు మండల పరిషత్ కార్యాలయం, కంకిపాడును ముత్తుసెల్వన్ సందర్శించారు. ముత్తుసెల్వన్‌ను ఎంపిడిఒ, కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ముత్తు సెల్వన్ 2021వ సంవత్సరం డికెంబర్ 21వ తేదీన సైకిల యాత్ర చేపట్టి ఇప్పటి వరకు 27600 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు.

గుడివాడ ఎఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటి సభ్యులు

ప్రజాశక్తి-గుడివాడ : నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావులు అన్నారు. బుధవారం గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్ కమిటీ సభ్యులకు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఏపీ ఎస్‌డబ్ల్యూసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. తొలుత నందివాడ మండలం జొన్నపాడు సెంటర్ నుండి ప్రారంభమైన కమిటీ చైర్మన్ యార్లగడ్డ రవి, ఇతర సభ్యులు కలిసి చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే రాము, రావి పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యదర్శి భాస్కరరావు కమిటీ చైర్మన్‌గా యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్‌గా గొరిపర్తి వెంకట నాగసుబ్బారావు, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రాము, కొనకళ్ళ నారాయణలు సబ్సిడీపై విత్తనాలు, మంజూరైన వ్యవసాయ పరికరాలను రైతాంగానికి అందచేశారు. కమిటి సభ్యులు ఆలమూరి మురళికష్ణ, చీకటి నాగలక్ష్మి, గంపా వెంకట్రమణ, గుల్లపల్లి రమాదేవి, కట్టా శ్రీనివాసరావు, కొండపల్లి రాఘవరెడ్డి, లింగం శివరావు, సూరపనేని ప్రదీప్, వెలగలేటి వెంకటేశ్వరమ్మ, యడ్లపల్లి నాంచారమ్మ, మహ్మద్ రషీద్‌బేగ్, తోట నాగలక్ష్మి, విర్ల విజయలక్ష్మి, వడ్డే కాంతి కుమార్‌లు, గుడివాడ పట్టణ, రూరల్, నందివాడ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హరిత విస్తీర్ణాన్ని పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల, గ్రామస్థాయిలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నిర్వహించాలని, జిల్లాలో హరిత విస్తీర్ణం పెంపునకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో ఉపాధి హామీ చట్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే పూర్తయిన పంట కుంటల వద్ద మొక్కలు నాటాలని, అదేవిధంగా బండ్ ప్లాంటేషన్ కూడా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025-26కు గాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 25.76 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని.. గ్రామం, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కషిచేయాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం రూ. 307 లక్ష్యాలను కూడా చేరుకునేందుకు ప్రణాళికాయుతంగా పనులు చేపట్టి, సద్వినియోగంపై ఉపాధి హామీ శ్రామికులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు 3,000 పంట కుంటలు లక్ష్యం కాగా ఇప్పటికి 753 పూర్తికాగా వివిధ దశల్లో ఉన్న మిగిలిన వాటిని కూడా పూర్తిచేసేందుకు కషిచేయాలన్నారు. కొత్త పంట కుంటలకు సంబంధించి రైతులను ప్రోత్సహించాలని, ఇందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సచివాలయం యూనిట్‌గా అవగాహన కల్పించాలన్నారు. 2025-26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించగా.. ఇప్పటివరకు 1,888 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు హాజరయ్యారు. డివిజన్, మండల స్థాయి అధికారులు వర్చువల్ గా హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఆయుర్వేదిక్ ఆసుపత్రి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: 50వ డివిజన్ రాఘవరెడ్డి రోడ్డులోని ఆయుర్వేదిక్ ఆసుపత్రి రీ మోడలింగ్ పనులను ప్రారంభించినట్లు సిపిఎం కార్పొరేటర్ బి.సత్యబాబు తెలిపారు. గొల్లపాలెం గట్టు ప్రాంతంలో సుమారు 40 సంవత్సరాల క్రితం ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. కాలక్రమంలో ఆసుపత్రి ఫ్లోరింగ్, రేకులు బాత్రూం, పాడై శిథిలావస్థకు చేరిన విషయాన్ని విఎంసి కమిషనర్ ‍ి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. కమిషనర్ ధ్యానచంద్ర సానుకూలంగా స్పందించి రూ.12 లక్షల వ్యయంతో ఆయుర్వేద హాస్పటల్ రీ మోడలింగ్ కొరకు నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి నిధులు విడుదల చేశారని వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, డాక్టర్ రవీంద్రబాబు, స్థానిక పెద్దలు ఈది నాగేశ్వరరావు, గుడిమెట్ల శివ, ఎండి షరీఫ్. రాంబాబు, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యబాబు

టిబి నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూపరింటెండెంట్ డాక్టరు శివ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టిబి వ్యాధి నియంత్రణ, నివారణ అవగాహన కార్యక్రమాలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు టిబి వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం గురించి వివరించారు. టిబి ప్రాణాంతక వ్యాధి కాదని దాన్ని వ్యాప్తి చెందకుండా అవగాహన, తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు ఆలయంలో జరిగే అన్నదానానికి ఘంటసాల మండలం ఘంటసాల గ్రామానికి చెందిన దోనేపూడి వెంకట బాల కోటేశ్వరరావు రూ.10 వేలు రాజేశ్వరరావు, రజనీకుమారి పేరుపై గో సంరక్షణకు రూ.15 వేలు, ఘంటసాల గ్రామానికి చెందిన వేమూరి అరవింద్ నిహారిక దంపతులు గో సంరక్షణకు 5రూ.5 వేలు ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషోర్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జర్నలిస్టుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ రామ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనేక జీఓలను విడుదల చేసే ప్రభుత్వాలు మీడియా అక్రిడిటేషన్ జీఓ విషయంలో తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురవుతున్నారని అన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజూరు అయ్యేవిధంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, జర్నలిస్టు హెల్త్ కార్డు, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఏపీఎంపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, వల్లూరు ప్రసాద్, తిరుమల శెట్టి నాగేశ్వరావు, నాగోతి శ్రీనివాసరావు, ఆర్ కోటేశ్వరరావు, సుంకర సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు బుధవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ముందుగా జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్ మైలవరం ఉపాధ్యాయులు కె.గోపాలం విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు చెప్పారు. తెలుగు బోధన పద్ధతులు, సామెతలు చెప్పి విద్యార్థులచే చెప్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.
కంచికచర్ల: కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. బుధవారం విద్యార్థులు బుక్ రీడింగ్ పై అవగాహన కల్పించారు. డాన్స్ మాస్టర్ రాహుల్ కుమార్ విద్యార్థులచే పాటలకు డాన్స్ పై శిక్షణ ఇచ్చారు., డ్యాన్స్ లో మెలుకులు నేర్పినారు, యోగ ఆంధ్ర సందర్భంగా డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు యోగా నేర్పించారు. కనకారావు విద్యార్థులకు చదరంగం నేర్పించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాల అధికారి రామచంద్రుడు, బీడీసీ నిర్వాకుడు యు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



కంచికచర్లలో శిక్షణలో పాల్గొన్న చిన్నారులు

పచ్చిరొట్టతో భూసారం వృద్ధి

ప్రజాశక్తి-వత్సవాయి: పచ్చిరొట్ట ఎరువుల సాగుతో భూసారం వృద్ధి చెందుతుందని రబీ సాగు అనంతరం రెండో పంటగా పచ్చి రొట్టె ఎరువులు పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని పెనుగంచిప్రోలు వ్యవసాయ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలో కొందరు రైతులు దాళ్వా సాగు అనంతరం ఆపరాల సాగు చేపట్టగా కొందరు రైతులు జీలుగు, పిల్లి పే సర, జానుము, ఒంటి పచ్చరట్ల ఎరువులను సాగు చేస్తున్నారని అన్నారు. కొందరు రైతులు దాళ్వా నూర్పిడి ఆలస్యం కావడంతో పొలాల్లో ఖాళీగా ఉంచారని పెసర మిను వంటి ఆపరాల సాగుకు అవకాశం లేని పొలాల్లో రైతులు జీలుగు, పెల్లి పెసర, వంటి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేపడితే భూసారం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల సాగు వల్ల రైజో బ్యుమ్ అనే బ్యాక్టీరియా వృద్ధి చెందే భూసారం పెరుగుతుందని బచ్చిరట్ట మొక్క వేళ్ళ నుంచి నత్రజని భూమిలో చేరుతుందన్నారు. తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. పచ్చిరొట్ట పైర్లు దాదాపు ప్రస్తుతం ఏపిగా ఎదిగి కలియ దున్నే దశలో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట మొక్కలు గట్టిపడితే పొలానికి మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతుందన్నారు. ఈ సమయంలో పచ్చిరొట్ట పైర్లను కలియ దున్నాలని పూత దశకు రాకముందే పచ్చిరొట్ట మొక్కలను కలయా దున్నుకోవాలని రైతులకు సూచించారు.

'తిరుపతమ్మ ఆలయంలో సౌకర్యాలు కల్పించాలి'

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ అమ్మ వారి గుడికి తెలుగు రాష్ట్రాల నుండి నిత్యం వేల ్సంఖ్యలో యాత్రికులు వస్తుంటారని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు తగ్గు చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎంపిపి, టిడిపి సీనియర్ నాయకుడు వేగినేటి గోపాలకృష్ణమూర్తి అన్నారు. బుధవారం ఆయన గృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చే యాత్రికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దేవస్థానం అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పర్యావరణ దినోత్సవంలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర పలుపునిచ్చారు. విఎంసిలోని ఆయా విభాగాలాధిపతులతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...గురువారం నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని నగరంలో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన అంశం ప్లాస్టిక్ నిర్మూలన అని, దానికనుగుణంగా ప్రజల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు క్లాత్ బ్యాగులు ఇవ్వాలని, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలు గురించి వారికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలనికోరారు. కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ సేకరణ కొరకు " ఫ్యాబ్రిక్ ఇన్ - ప్లాస్టిక్ అవుట్" స్టాల్స్‌ని ఏర్పాటు చేయాలన్నారు.



రాజకీయాల్లో రమణది చెరగని ముద్ర : ఉమా



నివాళులర్పిస్తున్న ఉమా, సౌమ్య

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర రాజకీయాల్లో మాజీ మంత్రి దేవినేని రమ్మంది చెరగని ముద్ర అని ఆయన సోదరుడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మాజీ మంత్రి టిడిపి నేత దేవినేని వెంకట రమణ, ప్రణీత దంపతుల 26వ వర్ధంతి టిడిపి ఆధ్వర్యంలో బుధవారం కంచికచర్లలో నిర్వహించారు. స్థానిక పేరకలపాడు రోడ్డు సమీపంలోని జాతీయ రహదారి పక్కన గల దేవినేని రమణ ప్రణీత ఘాట్ కు దేవినేని ఉమ, నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్తానిక మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దేవినేని వెంకట రమణ, ప్రణీత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు, మాజీ ఎంపిపి పరిటాల భాగ్యలక్ష్మి, నాయకులు అల్లీపాషా, వేమా వెంకట్రావు, గుత్తా రత్నం, అన్నదాత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గొట్టుముక్కల, కీసర, మోగులూరు, గాని ఆత్కురు, పరిటాల తదితర గ్రామాల్లో రమణ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.
నందిగామ: మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ 26వ వర్ధంతిని పురస్కరించుకొని నందిగామ పట్టణం రైతుపేటలో రమణ విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనతో సంతృప్తి : టిడిపి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తోందని టిడిపి 48వ డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ కొనియాడారు. బుధవారం చిట్టినగర్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలన పట్ల రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పాడి రాము, భోగవల్లి నాగబాబు, రాయన రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.